క్లుప్తంగా

నేడు చినగార్లపాడులో ఎన్నికల ప్రచారం

కారెంపూడి: ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మండలంలోని చినగార్లపాడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి వైఎస్సార్‌సీపీని బలపరచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్



వెల్దుర్తి: మండలంలోని బోదిలవీడు, కొత్తపుల్లారెడ్డిగూడెంలో గురువారం మాచర్ల రూరల్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో సీఐఎస్ఎఫ్ బలగాలు, పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించటం జరుగుతుందని ఈ సందర్భంగా సీఐ సురేష్ తెలిపారు. అందులో భాగంగా బోదిలవీడు, కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామాలలోని వీధుల్లో కవాతు నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ కవాతు నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్ఐ శ్రీహరి, రూరల్ ఎస్ఐ రాజశేఖర్, నాగార్జున సాగర్ ఎస్ఐ కొండారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి వేడుకలు



పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ బీసీ కన్వీనర్ కందులూరి శివయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలోని ఆర్ అండ్ బీ బంగ్లా సెంటర్‌లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని బీసీ నాయకులు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, బీసీ కన్వీనర్ కందులూరి శివయ్య, కంభంపాటి కోటేశ్వరరావు, కొండలు, పోచుమళ్ల కొండలు, ఇల్లూరి వెంకయ్య, కౌన్సిలర్లు కొక్కెర శ్రీను, పసుపులేటి ఆనంద్, సుందరరావు, ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణిక్యరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మందా ప్రేమ్‌రాజు, జంగాల బాబు, మందా విలియం, ఇర్లా గురుస్వామి, పాదిలి నాగరాజు, చల్లగుండ్ల స్వామి, బత్తుల చిన్నయ్య పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

దాచేపల్లి : సమానత్వం కోసం పోరాడిన మానవతా మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దాచేపల్లి సైదారావు అన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే జయంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైదారావు మాట్లాడుతూ బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలు సమాజంలో గౌరవం పొందేలా పూలే కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పార్టీ మాజీ పట్టణ కన్వీనర్ మునగా పున్నారావు, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎం.ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కందుల జాను, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

శావల్యాపురం: మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో మహిళ మెడలో బంగారపు గొలుసు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామంలో రామాలయం సమీపంలో నివాసం ఉంటున్న పసుమర్తి వెంకట్రావు ఆయన భార్య యశోద వేసవికాలం కావటం చేత బుధవారం రాత్రి తలుపులు తీసి ఇంటి లోపల రెండవ గదిలో నిద్రిస్తున్నారు. ఈక్రమంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి యశోద మెడలో ఉన్న 3 సవర్ల బంగారు గొలుసు లాక్కుని పరారయ్యారు. నిద్ర మత్తులో ఉన్న యశోద తన మెడలోని బంగారు గొలుసు అపహరణకు గురైందని గుర్తించి తన మంచం పక్కనే ఉన్న భర్తకు విషయాన్ని చెప్పింది. సత్వరమే చుట్టు పక్కల వెతికిన ఫలితం లేకపోవటంతో గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా సురేష్ తెలిపారు.

శాంతి.. సామరస్యానికి ప్రతీక రంజాన్

- రంజాన్ ప్రార్థనల్లో ప్రభుత్వ విప్ పీఆర్కే
- పలు మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ముస్లిం సోదరుల ప్రార్థనలు



ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముఫ్తీ షేక్ అబ్దుల్ రజాక్



రెంటచింతలలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో ప్రభుత్వ విప్ పీఆర్కే, ముస్లిం సోదరులు

రెంటచింతల: ప్రపంచ శాంతిని.. మత సామరస్యాన్ని చాటే పవిత్రదినమే రంజాన్ అని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రంజాన్ పర్వదినం పురస్కరించుకుని స్థానిక రేగుల మాన్యం కాలనీలోని ఈద్గాలో ముస్లిం మత గురువు మహమ్మద్ షఫీ నేతృత్వంలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో ప్రభుత్వ విప్ పీఆర్కే పాల్గొని మాట్లాడుతూ మానవాళికి జీవన విధానం తెలిపే పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన నెల రంజాన్ మాసం అన్నారు. ఆధ్యాత్మిక భావంతో జీవించినప్పుడే వ్యక్తులలోని కామ, క్రోధాలు వంటి చెడు లక్షణాలు దూరమవుతాయన్నారు. స్థానిక ఎర్రబాలెం కాలనీలో రూ.40 లక్షలతో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించి ముస్లింలకు కానుకగా ఇవ్వడం జరిగిందన్నారు. తాను ముస్లిం సోదరులకు ఎప్పుడూ అండగా ఉంటానని వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రేగులమాన్యం కాలనీలో ఈద్గా నిర్మాణానికి స్థలం మంజూరు చేయిస్తానన్నారు. నెల రోజుల ఉపవాస దీక్షల తర్వాత ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఈదుల్‌ఫిత్ర్ జరుపుకున్నారు. ఈ వేడుకలలో జామియా చైర్మన్ తండా సైదా, మజీద్, నూర్ మజీద్, బిలాల్ మజీద్ కమిటీల పెద్దలు చాంద్‌బాబు, దస్తగిరి, షేక్ ఇమాంస, ఐస్‌క్రీమ్ బుజ్జి, పలువురు మత పెద్దలు, సర్పంచ్ పేర్ల చౌడమ్మ, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూజల రామయ్య, జిల్లా బీసీ సెల్ మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఏరువ ప్రతాప్‌రెడ్డి, పేర్ల ముత్తయ్య, ఏలూరి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ

దాచేపల్లి : రంజాన్ పండుగ వేడుకలు గురువారం జరుపుకున్నారు. ఆకాశంలో నెలవంక కనిపించటంతో మండల వ్యాప్తంగా ఈ పండుగని ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీతో పాటు మండలంలోని అన్ని మసీద్‌లలో ప్రత్యేక నమాజ్‌లు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షామియానాల్లో రంజాన్ పండుగ నమాజ్ నిర్వహించారు. రంజాన్ పండుగ విశిష్టతను ముస్లిం మత పెద్దలు వివరించారు. నడికుడి మసీద్‌లోని ఇమామ్‌లకు వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సైదా నూతన వస్త్రాలు బహూకరించారు. పండుగ వేడుకల్లో పార్టీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ బుగ్గల జానీ, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, సర్పంచ్ షేక్ ఇమామ్‌వలి, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, నాయకులు సయ్యద్ మౌలాలీ, సయ్యద్ రఫీ, షేక్ డాడీ, షేక్ సైసావలి, పాప, ఆదాం, షైదా, షేక్ హుస్సేన్, మోమిన్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

మాచర్ల: రంజాన్ పండుగ పురస్కరించుకొని ఉత్సాహమైన వాతావరణంలో ముస్లింలు గురువారం పట్టణంలోని 24వ వార్డులో యాదవుల బజారు ప్రాంతంలోని ఈద్గాలో ముఫ్తీ షేక్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు. ఈద్గాలో పవిత్ర రంజాన్ ప్రార్థనల్లో అల్లాను వేడుకొంటూ నమాజ్ చేశారు. రెండు గంటల సేపు జరిగిన నమాజ్‌లో రజాక్ ప్రత్యేక ప్రార్థన చేసి ముస్లింలకు ఆశీస్సులందజేసి రంజాన్ ప్రత్యేకత గురించి వివరించారు. ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రార్థనలకు తరలివచ్చారు. ఒకరికొకరు ఆప్యాయంగా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం పెద్దలు అబ్దుల్ రహీం, చికెన్ బాజీ, బ్యూటిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ ఉప్పపాటి జాని, మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, అన్వర్‌బాషా, కౌన్సిలర్లు షేక్ మస్తాన్, దస్తగిరి, మదార్‌సాహెబ్, షేక్ కరిముల్లా, నాగుల్ మీరా, సుభాని, గులాం హుస్సేన్, మైనార్టీ నేతలు ట్రాక్టర్ కరిముల్లా, కో ఆప్షన్ సభ్యుడు అంగార్ బాషా, అల్లావుద్దీన్, కణితి మస్తాన్, షేక్ సులేమాన్, రాయవరం హుస్సేన్, షేక్ సుభాని, జలీల్, సామ్రాట్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

విజయపురిసౌత్‌లో...

విజయపురిసౌత్: రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం విజయపురిసౌత్‌లో ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గాలో ముస్లింల మత గురువు ఇమామ్ అబ్దుల్ గఫూర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింల జీవితంలో రంజాన్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందని, పవిత్ర గ్రంథం ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో స్థానిక మసీదు అధ్యక్షుడు ఎస్ రహంతుల్లా, కోశాధికారి వినయతుల్లా, కార్యదర్శి జాని, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ సలాం, మౌజమ్ ఎస్‌కే ఖాసిం, మెంబర్ ఎస్‌కే మస్తాన్‌వలి, మాజీ అధ్యక్షుడు ఎండీ అన్వర్, షేక్ మస్తాన్, షేక్ మహమ్మద్‌బాషా, ఏఎస్ఐ ఎస్‌కే మస్తాన్‌వలి, ఆటో అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

గురజాలలో...

గురజాల : రంజాన్ పండుగను ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. నెల రోజులు ఉపవాస ముండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పెద్ద మసీదు నుంచి అల్లాహ్ అక్బర్ అంటూ... లక్ష్మీటాకీస్ సెంటర్‌లోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇష్తిమాం సాబ్ ప్రబోధించిన సూక్తిని ప్రతి ఒక్కరూ ఆచరిస్తు ముందుకు సాగారు. పండుగను పురస్కరించుకుని ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈద్గాను, మసీదులను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముస్లిం మహిళలు సైతం ఒక చోటుకు చేరి ప్రత్యేక ప్రార్థనలు, నమాజ్ చేశారు.

కారెంపూడిలో...

కారెంపూడి: మండలంలో గురువారం రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ముగించి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ముస్లింలు ఆదినారాయణ కాలనీలోని ఈద్గా వద్దకు చేరుకుని అక్కడ మత పెద్దలు ఇచ్చిన రంజాన్ సందేశం విన్నారు. ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు చేశారు. కారెంపూడితో పాటు ఒప్పిచర్ల, పెదకొదమగుండ్ల, చింతపల్లి, కాచవరం తదితర గ్రామాల్లో రంజాన్ పండుగ ఘనంగా జరుపుకున్నారు.

మాచవరంలో...

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షలు తర్వాత ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ సందేశం ఇచ్చారు. సర్వ మానవాళిని ఎల్లవేళలా సుఖ సంతోషాలతో కాపాడాలని అల్లాహ్‌ను వేడుకున్నారు. మసీదులను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

క్రమశిక్షణ, ధార్మిక చింతల కలయికే రంజాన్

ఎమ్మెల్యే కాసు మహేష్‌వరెడ్డి



రంజాన్ ప్రార్థనల్లో ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: క్రమశిక్షణ, ధార్మిక చింతల కలయికే రంజాన్ పండుగ అని గురజాల శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని జానపాడు, తుమ్మలచెరువు గ్రామాల్లో రంజాన్ పండగ పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలకు ఆయన హాజరయ్యారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖురాన్ ఈ నెలలోనే ఆవిష్కరించబడిందని, ప్రేమ, అప్యాయతతో ముస్లిం సోదరులు మెలగాలన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, నాయకులు అల్లు పిచ్చిరెడ్డి, గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాశీం, కొఠారు నరసింహారావు, జమాల్, సైదా, తదితరులు ఉన్నారు.



విజయపురిసౌత్‌లోని ఈద్గాలో...



పిన్నెల్లి ఈద్గా వద్ద ప్రార్థనలు



గురజాల ఈద్గా వద్ద ప్రార్థనలు



మాచర్లలో నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులు



కారెంపూడిలోని ఆదినారాయణ కాలనీలో ప్రార్థనలు



రెంటచింతలలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



ఇమామ్‌లకు నూతన వస్త్రాలు అందజేస్తున్న దృశ్యం

'మేమంతా సిద్ధం' గ్రాండ్ సక్సెస్

- సీఎం జగన్ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరైన జనం
- ప్రజల రాకతో కనిపించిన ప్రభంజనం
- అడుగడుగునా సీఎం జగన్‌కు ఘన స్వాగతం



ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని పరిచయం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల అయ్యప్పనగర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిర్వహించిన మేమంతా సిద్ధం సభ గ్రాండ్ సక్సెస్ అయింది. గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల పట్టణ సమీపంలోని అయ్యప్పనగర్ వద్ద బుధవారం జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభకు భారీగా లక్షల్లో ప్రజలు హాజరు కావటంతో నియోజకవర్గంలోని ప్రతి పట్టణం, గ్రామంలో సభ సక్సెస్‌పై చర్చలు జరుగుతున్నాయి. గతంలో ఎన్నో సభలు జరిగినప్పటికీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు అభిమానులు విశేషంగా హాజరై నినాదాలతో సభా ప్రాంగణాన్ని హోరెత్తించటం, సభా ప్రాంగణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలు ఉన్న ప్లకార్డులతో, మేమంతా సిద్ధం బోర్డులతో సభా ప్రాంగణమంతా రంగుల మయంగా మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. సభా ప్రాంగణంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని, సీఎం జగన్ అభినందించారు. సభకు ముందుగానే లక్షల సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు హాజరవుతారని గ్రహించి పట్టణ శివారులోని అయ్యప్పనగర్ ప్రాంతంలో విశాలవంతమైన ప్రాంతంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయటంతో అందరికీ సౌకర్యవంతంగా ఉంది. హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులకు, అభిమానులకు, కార్యకర్తలకు తాగునీరు వంటివి ఏర్పాటు చేశారు. అన్ని ఏర్పాట్లు చేయటంతో ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలుగలేదు.

భారీగా హాజరైన మహిళలు...

మేమంతా సిద్ధం సభకు మహిళలు సైతం నడుం బిగించి సభా ప్రాంగాణానికి చేరుకోవటంతో సభ అంతా మహిళలతో నిండుగా కనిపించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి అందించిన నవరత్నాల పథకాలతోపాటు అభివృద్ధిపై ప్రతి మహిళ ఎంతో గొప్పగా సభా ప్రాంగణంలో తెలపటం జరిగింది. ప్రతి పథకం మహిళలకు అందించటంతో నేడు ఎంతో మంది మహిళలు అభివృద్ధి బాటలో నడుస్తున్నారు.

సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు...

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిడుగురాళ్ల అయ్యప్పనగర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురజాల నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ, బైపాస్ రోడ్డు, మూడు పట్టణాలు, 57 గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు, జానపాడు రైల్వే బ్రిడ్జికి రూ.52 కోట్లు నిధులు మంజూరు చేయటం, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులతోపాటు సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు.

ప్రజలు మెచ్చిన నాయకుడు జగనన్నకు అండగా ఉందాం



జెట్టిపాలెం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పీఆర్కే

రెంటచింతల: రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలు మెచ్చిన నాయకుడు సీఎం జగనన్నకు ప్రతి ఒక్కరం అండగా ఉందామని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ప్రచార రథంపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో చేపట్టిన రోడ్‌షోకు గ్రామ ప్రజలు హారతులు ఇస్తూ, పూల వర్షం కురిపిస్తూ నీరాజనం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ కరోనా వంటి అనేక కష్టాలు వచ్చినా రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు తీసుకురావడానికి జగనన్న నవరత్నాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేశారని గుర్తు చేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించిన ఘనత సీఎం జగన్ ఒక్కరికే దక్కిందన్నారు. సీఎం జగన్ ప్రజలకు మంచి చేయడం చంద్రబాబుకు ఆయన దత్తపుత్రుడికి నచ్చక కుటిల రాజకీయాలు చేస్తూ కొత్త డ్రామాకు తెర లేపారని వారికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిద్ధం సభలకు వచ్చే ప్రజాస్పందనతో ఎల్లో మీడియాకు దిక్కుతోచక కుళ్లు కుతంత్రాలు, అబద్ధాలతో ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు విమర్శించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలన్నా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మాచర్ల అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను... నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి మన సోదరుడు పి.అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని సీఎం జగన్ జిందాబాద్... ఎమ్మెల్యే పీఆర్కే జిందాబాద్ అంటూ నినాదాలు చేసి హోరెత్తించారు. గ్రామానికి చెందిన మరో 5 కుటుంబాలు టీడీపీని వీడగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైఎస్సార్‌సీపీలోకి ఎమ్మెల్యే పీఆర్కే ఆహ్వానించారు. సర్పంచ్ దావులూరి నాగమ్మ, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు పూజల రామయ్య, మోర్తల ఉమ, చల్లా మట్టారెడ్డి, దాసరి చౌడేశ్వరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు దావులూరి ఉదయకుమారి రమేష్, అల్లం ప్రతాప్‌రెడ్డి, శీలం అంజయ్య, మేకపోతుల బూరెడ్డి, గీదా సీతారామిరెడ్డి, నాయకులు కుందురు పేరెడ్డి, మేకపోతుల శివారెడ్డి, వడితే బుడ్డసైదా, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, బద్దూరి బ్రహ్మారెడ్డి, పమ్మి సీతారామిరెడ్డి, ఏలూరి సత్యం, గొట్టం భాస్కర్‌రెడ్డి, ఉమ్మా రామాంజిరెడ్డి, ఏరువ ప్రతాప్‌రెడ్డి, మాచర్ల యాకోబు, పేర్ల ముత్తయ్య తదితరులున్నారు.

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు శరవేగంగా ఏర్పాట్లు



చెన్నకేశవ స్వామి దేవాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌దాస్ దంపతులు



చెన్నకేశవ స్వామి దేవాలయం ముందు నిర్మిస్తున్న షెడ్డు

మాచర్ల: పట్టణంలో వేంచేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవాలయంలో ఈ నెల 21 నుంచి జరగనున్న బ్రహ్మోత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా మూడు రోజులుగా గుడి ప్రాంగణంలో ఎండా కాలం భక్తులు ఇబ్బంది పడకుండా దేవాలయం బయట భారీ స్థాయిలో మూడు షెడ్లను రూ.11లక్షల వ్యయంతో శరవేగంగా నిర్మాణం చేస్తున్నారు. అదే విధంగా బ్రహ్మోత్సవాలలో కీలకఘట్టమైన రథోత్సవానికి కేసీపీ సంస్థ ఆధ్వర్యంలో రథానికి మరమ్మతులు నిర్వహిస్తున్నారు. రథోత్సవంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. గుడి మరమ్మతు పనులు, షెడ్లు నిర్మాణం, రథం పనులు ఈవో సాంబయ్య ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

కమిషనర్ ప్రత్యేక పూజలు...

పట్టణంలో వేంచేసియున్న, పాత మాచర్లలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈ నెల 21 నుంచి జరగనున్న బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ మున్సిపల్ కమిషనర్ వెంకట్ దాస్ దంపతులు స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కమిషనర్ దేవాలయంలోని ఏర్పాట్లను పరిశీలించి దేవదాయ శాఖ వారి ద్వారా బ్రహ్మోత్సవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురపాలక సంఘం తరపు నుంచి దేవాలయానికి ఎటువంటి సహకారం కావాలన్నా అందిస్తానన్నారు. ఆలయ అర్చకులు అడిగొప్పల చెన్నకేశవాచార్యులు ప్రత్యేక పూజలు చేసి కమీషనర్ దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.

నందికుంట విఘ్నేశ్వరుడికి రూ.55,367 ఆదాయం



నాదెండ్ల: గణపవరం-నాదెండ్ల డొంక రోడ్డులో కొలువైయున్న చారిత్రాత్మక ఆలయం శ్రీ నందికుంట విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ కానుకల లెక్కింపు నిర్వహించారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కె.మంజూష, ఈవో ఎన్ తులసీదాస్, త్రిపురారెడ్డి, గ్రామ పెద్దలు, పూజారి ఇర్లపాటి వాసుతో కలిసి హుండీ ఆదాయం లెక్కించారు. ఉగాది సందర్భంగా విరాళాల రూపంలో రూ.13,683లు రాగా, మార్చి 19 నుంచి ఉగాది రోజు వరకూ హుండీ ఆదాయం రూ.41,684లు రాగా, మొత్తం రూ.55,367లు సమకూరింది.

జామ తోట దగ్ధం

సత్తెనపల్లి: ప్రమాదవశాత్తు జామ తోట దగ్ధమైన ఘటన సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.పంట వ్యర్థాలు దహనం చేస్తుండగా.. కొలు రైతు సిద్దు సాగర్‌కు చెందిన 1.75 ఎకరాల జామ తోటలో మంటలు వ్యాపించాయి. సుమారు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు చెప్పారు.